
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 12 అక్టోబర్ 2024



## నాసిరకం పనులకు నిదర్శనం
# ఈ పగుళ్లు



నిజాలు కప్పిపుచ్చేందుకే ప్రశ్నించిన వారికి నగదు పంపిణీ.
ప్రారంభానికి ముందే సపోర్టు గోడ కూలటం నాసిరకం పనులకు నిదర్శనం.



**సత్తుపల్లి అక్టోబర్11 ప్రజా జ్యోతి.**

కేంద్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశం తో, రహదారులను విస్తరింపజేసి, సులువైన, మెరుగైన మార్గం ప్రజలకు అందించాలని తపనతో ఉంటే, సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో గల గ్రీన్ ఫీల్డ్ హైవేలో బోలెడన్ని అవకతవకలు జరుగుతున్నాయి. ప్రారంభానికి ముందుగానే వేంసూర్ మండలంలో గల రాజు గూడెం గ్రామాల నిర్మించిన హైవే వంతెన పై సపోర్ట్ గా ఉన్న గోడ కుప్పకూలిపోగా దాని స్థానంలో మరొక సపోర్టర్ కట్టి తూతూ - మిగతా3లో

## దేవీ నవరాత్రి పూజా కార్యక్రమాల్లో
# పాల్గొన్న మంత్రి తుమ్మల






### ఘన స్వాగతం పలికిన కమిటీ సభ్యులు

**కల్లూరు అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):**

పట్టణ కేంద్రం పుల్లయ్య బంజర రోడ్ లో ఏర్పాటు చేసిన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రులు సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ లకు ఘన స్వాగతం పలికారు.అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై మెండుగా ఉండాలని,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,వారి కోర్కెలు నెరవేరాలని,వ్యాపార అభివృద్ధి జరగాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మట్టా దయానంద్ లను మహిళలు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మంత్రి తుమ్మల అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, దారా నగేష్,వేముల శ్రీనివాస్,మండల కాంగ్రెస్ నాయుకులు పెద్దబోయిన శ్రీను,ధారా రంగ,ఎనుముల రాము,ఆళ్లకుంట నరసింహారావు,మట్టా రామకృష్ణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వీరలక్ష్మీ అలంకారంలో
# అమ్మవారి దర్శనం

**భద్రాద్రి కొత్తగూడెం**

భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం లోని లక్ష్మీతాయారు అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం 8 వ రోజు వీరలక్ష్మీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. అలాగే 12 వ తేదీ (శనివారం) విజయదశమి సందర్భంగా అమ్మవారు నిజరూప(మహాలక్ష్మి) దర్శనం ఇస్తారు. సాయంత్రం దసరా మండపంలో - మిగతా3లో






మీ.. అడపా అనిల్ చౌదరి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు

# రేఖ ముత్తయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

తిరుమలాయపాలెం, అక్టోబర్ 11, ప్రజా జ్యోతి : రేఖ ముత్తయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తంబురు దయాకర్ రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యం కారణంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఆయన కన్నుమూశారు. విషయం తెలుసుకున్న పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలం, జల్లిపల్లి గ్రామానికి చేరుకొని ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేఖ ముత్తయ్య కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేశారని, పార్టీ అధికారంలోకి రావడంలో ఆయన కృషి ఎంతో ఉన్నదని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల వారి సంక్షేమానికి అహర్నిశలు పని చేశారని వారు మృతి చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఏలూరి ఆనందరావు, రామ సాయం నరేష్ రెడ్డి, మేకల సైదులు యాదవ్, రామ సహాయం అరవింద్ రెడ్డి, బెల్లం శ్రీనివాస్, కొప్పుల అశోక్, పొట్ల కిరణ్, మట్ట వెంకటేశ్వరరావు, చిపరపల్లి రమేష్, కేస కొమురయ్య, అజ్మీర బాలాజీ నాయక్, అజ్మీర దేశీయ నాయక్, లూనావత్ పాండు, మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, ఐజెయు జిల్లా కమిటీ సభ్యులు పప్పుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


# విలేకరులకు సౌకర్యాలు కల్పించండి..

సత్తుపల్లి అక్టోబర్11 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జేవియర్ ఓసి లో ఏర్పాటుచేసిన ఉజ్వల సింగరేణి... ఉద్యోగుల పాత్ర లో ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి సిఎండి బలరాం నాయక్ ను సత్తుపల్లి వి లేకరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విలేకరులు జీతాలు లేక, ఉండటానికి ఇండ్లు లేక, అద్దెలు కట్టుకో లేని పరిస్థితిలో ఉన్నారని, సింగరేణి ప్రభావిత ప్రాంతంలో నివసిసు న్నారని, అనారోగ్య బారిన పడుతూ తమ బాధ్యతలను నెరవేరు స్తున్నారని, అర కోర జీవితాలు తో చాలా కష్టాలు పడుతున్నారని, సింగరేణి తరపున అందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, ఉచిత వైద్యం అందించి ఆదుకోవాలని సిఎండి ని కోరారు. పై విషయాలకు సాను



కూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమంలో బర్ల వెంకట రామారావు, కందుల గురవయ్య, బత్రా శ్రీనివాస్, లింగగిరి రామకృష్ణ, కోట అశోక్, రాంబాబు, దార్ల సురేష్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# డిఆర్డిఏ, పిఏసిఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.




మండల తహసిల్దార్ పివి రామకృష్ణ

తిరుమలాయపాలెం, అక్టోబర్ 11, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండల పరిధిలోని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మండల తహసిల్దార్ పివి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమలాయపాలెం మండలంలో ఏర్పాటు చేస్తున్నటువంటి వడ్ల కొనుగోలు కేంద్రాలు ఎదుల చెరువు, జల్లిపల్లి, సుబ్లేడు, కాకరవాయి, బీరోలు, జూపెడ, రాజారాం, దమ్మాయిగూడెం, పాతర్లపాడు గ్రామాలలో డిఆర్డిఏ, పిఏసిఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. సన్న వడ్ల రకానికి కింట 2300 రూపాయల తో పాటు కింటాకు 500 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. దొడ్డు వడ్ల రకానికి కింటాకు 2280 రూపాయలు ఇస్తుందని ఆయన అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు మండలాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ




కల్లూరు అక్టోబర్ 11(ప్రజా జ్యోతి): టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభ విజయవంతం చేయాలని శుక్రవారం కల్లూరులో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా నాయకులు కె.పుల్లారావు మాట్లాడుతూ ఈ నెల 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభలో భారతదేశంలో 14 రాష్ట్రాల్లో సంఘటిత,అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల అందరి సమక్షంలో టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభ జరుగుతుంది. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు,సంఘటిత, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు బి.సత్యం, ఇ.యేసు,వెంకటి,టి. రాంబాబు,బి రామకృష్ణ,ఆర్. వెంకటేశ్వర రావు,కె గోపాలస్వామి, టీ పుల్లారావు,వీరభద్రం,కృష్ణ పాల్గొన్నారు.


# నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు



సత్తుపల్లి అక్టోబర్11ప్రజా జ్యోతి.: తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతీకరంగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ చెడు మీద మంచి సారించి, విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగను పురస్కరించుకొని, జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడుని తొమ్మిది రోజులపాటు యుద్ధం చేసి 10వ రోజున అతన్ని వధించి సందర్భంలో ప్రజలందరూ సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో వృద్ధి చెంది చెందాలని కోరారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా..

## ఆర్ట్ స్టూడియో అధినేత పెరుగు ప్రసాద్..



తల్లాడ, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్):చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని ఆంటోనీ రెడ్డి స్టూడియోస్ అధినేత పెరుగు ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దసరా పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రైతులు, మహిళలు, యువకులు, చిన్నారులు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఖమ్మం జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# డి.ఎం.ఎఫ్.టి నిధులు సత్తుపల్లికి కేటాయించాలి.













## లారీ ఓనర్స్ కు లోడింగ్ ఇచ్చి న్యాయం చేయండి.. లేదంటే ఆత్మహత్యలే శరణ్యం...ఎంఎల్ఏ మట్టా. మొక్కలను పెంచండి... కాలుష్యాన్ని నివారించండి.

సత్తుపల్లి అక్టోబర్11 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఉజ్వల సింగరేణి.. ఉద్యోగుల పాత్ర అనే కార్యక్రమాన్ని పట్టణంలోని జేవియర్ ఓ.సి లో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సమిష్టి కృషితో ఎక్కువ ప్రొడక్షన్ చేస్తున్నారని, దీనివల్ల సింగరేణి ప్రభావిత ప్రాంతమైన రేజర్ల, కొత్తూరు, వెంగళరావు నగర్, జలగం నగర్, కిష్టారం,ఎన్టీఆర్ నగర్ ప్రభావిత ప్రాంతాలలో ఎక్కువ నష్టం వాటిల్లుతున్నదని, బ్లాస్టింగ్ సమయంలో ఇండ్లు కూడా దెబ్బతింటున్నాయని, ప్రభావిత ప్రాంత వాసులు భయపడుతూ జీవిస్తున్నారని, ఎక్కువ నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని, దెబ్బతిన్నా ఇండ్లను కొత్త ఇండ్లు ఏర్పాటు చేయాలని, ఆయా ప్రాంతాల్లో డివైడర్లు, రోడ్లు, డ్రైనేజీలు, సోలార్ లాంప్ లు, పాఠశాల పిల్లలకు సైకిళ్ళు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, జ్యోతి నిలయం నుండి కిష్టారం వెళ్లే రహదారిలో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, దానిని వెంటనే 4 లైన్ల నిర్మాణం చేపట్టాలని,నష్టం ఉన్న ప్రాంతం కాబట్టి డి.ఎం.ఎఫ్.టి నిధులు ఈ ప్రాంతాలకే కేటాయించాలని, సింగరేణి నమ్ముకొని భూమి కోల్పోయిన బాధితులు, లారీలు కొని సుమారు 700 మంది ఆధారపడి ఉన్నారని, వాళ్లు ఈ.ఎం.ఐ కట్టలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారని, వారందరికీ లోడింగ్ ఏర్పాటు చేసి, వారి జీవితాలు నిలబెట్టాలని కోరారు. సైలో బంకర్ పొల్యూషన్ తగ్గించాలని, 250 నుండి 300 ఇండ్ల వరకు నూతన ఇండ్లను ఏర్పాటు చేయాలని, రైతులకు సోలార్ పంప్స్ ఏర్పాటు చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ద్వారా లాభాలలో 33% బోనస్ ని కేటాయించారు అని, ఎప్పుడు ఇవ్వని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5వేలు బోనస్ ఇవ్వటం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం అని మంత్రివర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. కిష్టారం లో1000 గజాలస్థలం ఇచ్చి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. కనీసం లక్ష మొక్కలు నాటి వాటిని సంరక్షించి కాలుష్యాన్ని నివారించాలన్నారు. సింగరేణి వల్ల నష్టం అని తెలిసిన,సర్వం కోల్పోయి ఉన్న వాళ్ళకి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి 360 రోజులు నడిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యధిక బొగ్గు సత్తుపల్లి నుంచి వస్తుంది కాబట్టి ,జి ఎం ఆఫీస్ సత్తుపల్లి తొందరగాఏర్పాటు చేయాలని అన్నారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జిఎం ఆఫీస్ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, ఇటువంటివి ఏర్పాటు చేస్తే సమాజం ఇంకా అభివృద్ధి చెందిందన్నారు. సింగరేణి కార్మికులు అందరం కలిసి సంస్థను కాపాడుకొని, ముందు ముందు ఇంకా అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేద్దామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 440 కారుణ్య నియమాలు జరిగాయని, 800 వందల కోట్లు బోనస్ రూపంలో అందించారని, సింగరేణి కి భూములు ఇచ్చి 3500 కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారని, ప్రతి ఒక్కరికి సింగరేణి తరఫున మంచి సేవలు అందించాలన్నారు. అనంతరం సింగరేణి సి.ఎం.డి బలరాం నాయక్ మాట్లాడుతూ దసరా పండుగ రోజున నూతన గృహాలకు పూజ చేసేందుకు హామీలు ఇచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు మొక్కలు నాటుతామని, సింగరేణి ప్రభావిత ప్రాంతాలు అభివృద్ధికి నిధులు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం శాలెం రాజు, పీవోలు ప్రహ్లాద, నరసింహారావు, రాజ్ కుమార్, నరసింహారావు, సుధాకర్, రజాక్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వార్డు కౌన్సిలర్ కంటే నాగలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, రఫీ, సింగరేణి నాయకులు, కాంగ్రెస్ నాయకులు, ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి,కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా కుంకుమ పూజ, పల్లకీ ఊరేగింపు







పెనుబల్లి, అక్టోబర్ 11, ప్రజాజ్యోతి : పెనుబల్లి మండల కేంద్రంలోని వియం బంజర హనుమాన్ నగర్ నందు కొలువైన దుర్గాదేవి అమ్మవారి వద్ద శుక్రవారం ఆడపడుచులు కుంకుమ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దుర్గా దేవి ఆశీస్సులతో భక్త జనం సుభిక్షంగా ఉండాలని కాలనీ వాసులు సుఖసంతోషాలతో జీవించాలని, చెడుపై మంచి విజయం సాధించడానికి దేవీ నవరాత్రులు జరుపుకుంటారని ఆలయ కమిటీ వారు తెలిపారు. శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా, రెండవ రోజు గాయత్రి దేవిగా, మూడవరోజు లలితా దేవి, నాల్గవ రోజు అన్నపూర్ణ దేవిగా, ఐదవ రోజు చండీ మాతగా, ఆరవ రోజు సరస్వతీ దేవిగా, ఏడవ రోజు శ్రీ దుర్గా దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. భవాని మాలాదారులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో భజన బృందాలతో, కోలాటాలతో, అమ్మవారిని పల్లకిలో మోస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రీరంగం నరసింహాచార్యులు, శ్రీరంగం శ్రీనివాసచార్యులు లతోపాటు కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు,కాంగ్రెస్ కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు.



సత్తుపల్లి అక్టోబర్11 ప్రజా జ్యోతి. : రైతులకు,అధికారులకు నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, విజయదశమి శుభాకాంక్షలు. నియోజకవర్గంలోని ప్రజలందరూ, సుఖ సంతోషాలతో, అభివృద్ధి చెందాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండి, అష్టైశ్వర్యాలతో తులతూగాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తెలిపారు.

# వీరలక్ష్మీ అలంకారంలో అమ్మవారి దర్శనం

-మొదటిపేజీ తరువాయి



శమీ పూజ, ఆయుధ పూజ, శ్రీరామలీల (రావణ వధ) మహోత్సవం నిర్వహిస్తారు. కాగా12న (శనివారం) విజయదశమి సందర్భంగా భద్రాద్రి రామయ్యకు పట్టాభిషేకం, విజయోత్సవం, ఆయుధపూజ, శ్రీరామ్‌లీలా మహోత్సవం నిర్వహించనున్నారు. అక్టోబర్ 17న శబరి స్మృతియాత్ర సయితం నిర్వహిస్తారు. కాగా ఏడో రోజు గురువారం అమ్మవారు ఐశ్వర్యలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రూపంలో ఉన్న అమ్మవారిని ఆరాధిస్తే శాసకత్వం, వాక్కు ప్రభావం, అనంత ఐశ్వర్యం కలుగుతుందని వేద పండితులు చెబుతున్నారు. సాయంత్రం నిర్వహించిన సామూహిక కుంకుమార్చనకు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. అలాగే చిత్రకూట మండపంలో రామాయణ పారాయణోత్సవాల్లో భాగంగా వేదపండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఈ నెల 17న భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో శబరి స్మృతి యాత్ర నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. 17న ఉదయం 6:30 నుంచి 8:30 గంటల వరకు గిరి ప్రదక్షిణ, చిత్రకూట మండపంలో 8:30 నుంచి 11:30 వరకు నిత్య కల్యాణం, 11:30 నుంచి 12 గంటల వరకు స్వామివారికి వివిధ పుష్ప, ఫలార్చన, మంత్రపుష్పం, ప్రసాద వినియోగం ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 8:30 నుంచి 10 గంటల వరకు స్వామివారి ప్రచార రథంతో వినాయకపురం నుంచి ముత్యాలమ్మ ఆలయం వరకు శోభాయాత్ర, ఉదయం 10:30 నుంచి 12:30 వరకు ముత్యాలమ్మ ఆలయం వద్ద భద్రాచల స్వామివారి ప్రచారమూర్తుల కల్యాణోత్సవం, అన్నప్రసాద వితరణ ఉంటుందని ఈవో వివరించారు. కాగా శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు రోజుకో అలంకారంలో శ్రీ లక్ష్మీతాయారు అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు.

## నాసిరకం పనులకు నిదర్శనం ఈ పగుళ్లు.



-మొదటిపేజీ తరువాయి

మంత్రంగా నిర్మాణాన్ని చేపట్టారు. అధికారులు పర్యవేక్షణ లోపంతో ఇలా జరుగుతుంది అనే రైతులు వాపోతున్నారు. ఖచ్చితమైన క్వాలిటీతో కట్టిస్తే నిర్మాణం కూలిపోయేది కాదు. ప్రారంభానికి ముందే ఇలా జరిగితే భవిష్యత్తులో కట్టిన కలవర్టుల సంగతి ఏమవుతుందని ప్రజలు భయపడుతున్నారు. ప్రాణానికి ప్రాణంగా నమ్ముకున్న భూములను గ్రీన్ ఫీల్డ్ కి ఇస్తే పనులన్నీ నాసిరకంగా జరుగుతున్నాయని వాపోతున్నారు. సైడ్ వాల్స్ గా పెట్టే బిళ్ళలు కనీసం నాణ్యతను కోల్పోతున్నాయని, కొన్ని పగిలిపోయిన బిళ్ళలుగా ఉన్నాయని, కల్వర్టు కింద ఉంచిన బిల్లా ముక్కగా మిగిలిపోవడం నాసిరకానికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారుల స్పందించి క్వాలిటీని పెంచి నాణ్యత పై శ్రద్ధ చూపాలని ప్రజల కోరుతున్నారు.

# ఐపిఎంలో అక్రమ ప్రమోషన్లు.. కోర్టు ధిక్కార చర్యలు

**హైదరాబాద్ :** నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రత్యేక ఎజండా తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం లోని ఐ. పి. ఎం. నారాయణ గూడలో ఏదేచ్చగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన పి ఎం ఎస్. కె కుమార్ కు తెలంగాణ రాష్ట్ర విభజన చట్టానికి వ్యతిరేకం గా తాత్కాలిక పదోన్నతులు కల్పించడం జరిగినదని సాటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఐ. పి. ఎం డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న డా. శివలీలా పీఎంఎస్ కే కుమార్ కు కల్పించి న అక్రమ ప్రమోషన్లను సమీక్షించి రివర్షన్ ఇవ్వకుండా చట్టాన్ని, సుప్రీం కోర్టు ఉత్తర్వులను కూడా బేఖాతారు చేస్తూ, కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు డబ్ల్యూ పి నెంబర్ 1284/2020 స్టే ఆర్డర్ మరియు జీవో ఎంఎస్ నెంబర్ 106 ఫైనల్ బై ఫర్ కేషన్ అయినా కానీ పి ఎమ్ ఎస్ కె కుమార్ తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇస్తూ ఇంకో ప్రమోషన్ తీసుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నాడని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ మెమో నెంబర్ 6307/జి /2022-1 వైద్య ఆరోగ్యశాఖ తేదీ:



01-09-2022, డబ్ల్యూపీ నెంబర్ 26476/2022 యొక్క ఉత్తర్వులు మరియు డబ్ల్యూ పి నంబర్ 14588/2014 ఎ ఎస్ ఎల్ పి సి నెంబర్ 015516/2024 ఉత్తర్వులను అమలు చేయకుండా,ఎల్ ఎస్ వన్ గా కొనసాగిస్తున్నారని తెలిపారు. అతనికి రివర్షన్ చేయకుండా సీనియర్ ధీమతిలక్ష్మి చిన్న పోస్టులో పి ఎం ఎస్ కే కుమార్ జూనియర్ అయ్యుండి పెద్ద పోస్టులో విధులు కొనసాగిస్తున్నారని, తాత్కాలిక ప్రమోషన్ల లో చెల్లించబడిన జీతం రికవరీ చేయమని ఉన్న ఉత్తర్వులను బేఖాతారు చేస్తూ తెలంగాణ ఉద్యోగులకు మాత్రం చట్టభద్దంగా రావలసిన ప్రమోషన్లను అడ్డుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే మెమో లు ఇవ్వడం దూర ప్రాంతాలకు బదిలీ చేయడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారని, ప్రమోషన్ ఇవ్వమని కోర్ట్ ఉత్తర్వులు తెచ్చుకున్న ఒక తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక అధికారిని ఉద్యేశ్య పూర్వకంగా ఆదిలాబాద్ లో పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.. ఐ. పి. ఎం. డైరెక్టర్ డా. శివలీల, పి. ఎం. ఎస్. కే కుమార్, అనిల్ కుమార్ ఒక గ్రూప్ గా ఏర్పడి తెలంగాణ ఉద్యోగులకు అన్యాయం చేస్తూ ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఉద్యోగులకు కొమ్ము కాస్తూన్నారని ఐ. పి. ఎం. ఉద్యోగులు ఆరోపిస్తూన్నారు. డా. శివలీల ను బదిలీ చేసేవరకు ఐ. పి. ఎం. లో. అక్రమాలు ఆగే పరిస్థితులు కనిపించడం లేదని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేసారు.

## నాంపల్లిలో అమ్మవారి విగ్రహం ధ్వంసం

**హైదరాబాద్ :** ప్రతీ ఏడాది ఎక్కడో దగ్గర హిందు ఆరాధ్య విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు కొందరు వ్యక్తులు. తెలుగు రాష్ట్రాల్లో ఇది మరీ ఎక్కువ. తాజాగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేశారు గుర్తు తెలియని వ్యక్తులు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎగ్జిబిషన్ సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేశారు. రాత్రి దండియా కార్యక్రమం పూర్తయ్యే వరకూ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉన్నారు పోలీసులు. అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.కరెంట్ ఆపేసి సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, ఆపై అమ్మవారి విగ్రహం డ్యామేజ్ చేశారు. అమ్మవారి చేతి విరిగిపడి కింద ఉంది. ఉదయం చుట్టుపక్కలున్న భక్తులు విగ్రహం డ్యామేజ్ అయిన విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న?రు అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్.ఘటన జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారాయన. వెంటనే కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు బేగంబజార్ పోలీసులు. ఈ ఘటనపై భక్తుల మండిపడుతున్నారు. విగ్రహంపై దాడి చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పలు హిందు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గతంలో కాకినాడలో ఇలాంటి ఘటన జరిగింది. దుర్గామాత అమ్మవారి విగ్రహాలను ధ్వంసం చేశారు గుర్తు తెలియని వ్యక్తులు. అప్పట్లో ఈ వ్యవహారంపై పెద్ద రచ్చ అయ్యింది. ఇప్పుడు హైదరాబాద్ వంతైంది.

## తండ్రిని పట్టించుకోని కొడుకు

**కరీంనగర్ :** ఆ తండ్రికి ఇద్దరు కొడుకులు.. వారిద్దరి చూసి తెగ మురిసిపోయేవాడు. తన జీవితం రాజ భోగంగా ఉంటుందని భావించాడు. వారిద్దరు పెద్దవాళ్లయ్యారు.. పెళ్లి చేశాడు. ఇంతలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ప్రభుత్వం ఇచ్చింది. ఆ ఇంటిని పెద్ద కొడుకు తన భార్య పేరిట రాయించుకున్నాడు.చివరకు ఆ తండ్రిని రోడ్డు మీదకు గెంటేశారు కొడుకులిద్దరు. రోడ్డుపై భిక్షాటన చేస్తూ కడుపు నింపుకునేవాడు. ఈ విషయం ఆయన ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాడు పెద్దాయన. రంగంలోకి దిగిన అధికారులు,